# దేవుని గూర్చిన సత్యము

**పాఠ్యోద్దేశం:** యేసుక్రీస్తు ద్వారా మరియు దేవుని వాక్యములో నిలిచియుండు వారి ద్వారానే దేవుని స్వభావమును గూర్చిన సత్యమును అర్థము చేసుకొనబడుతుందని చూపుట.

## ఉపోద్ఘాతము

దేవుని గుర్తించుటకు నిర్ణయము చేసికొనిన, దేవుని గుర్తించినట్లేనని చాలమంది అనుకొను చున్నారు. దేవుని ప్రార్థించుచున్నామని ప్రకటించినట్లైనా వారు ఏదోలాగున దేవుని ప్రార్థించినట్లేనని తలంచుచున్నారు. 'దేవుడా' అని ఉచ్చరించినంత మాత్రము ననే నిజమైనవాడు ప్రత్యక్షమవునని వారు తలంచుచున్నారు. అయినప్పటికిని, మనము నిజమైన దేవునికి సంబంధించిన వారమని తెలిసికొనుటకు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మాత్రమే ఆయనను ఎరుగుట ఏకైక మార్గమాని మనము గ్రహించుట అవసరము. "మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని, దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమును గ్రహించియున్నాడు." (1 యోహాను 5:20)

తన వ్యక్తిత్వమును మరియు పనిని గూర్చి పిలాతు ప్రశ్నించినపుడు యేసు ఈలాగు చెప్పెను. "నీవన్నట్టు నేను రాజునే" సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని ఇందు నిమిత్తము ఈ లోకమునకు వచ్చితిని. సత్యసంబంధియైన ప్రతివాడును నా మాట వినుననెను (యోహాను 18:37). మనము "సత్యసంబంధు లము," గనుక యేసును తమ జీవితములను ఏలనిచ్చువారే దేవుని రాజ్యపౌరులు. అందు వలన దేవుని గూర్చిన సత్యమును మరియు మన నిమిత్తము ఆయన ఉద్దేశమును గ్రహించగలుగుచున్నాము. మన జీవితములను మనము ఆ విధముగా క్రమపరచుకొందుము.

దేవుని గూర్చిన సత్యమును ఎరుగుట మన ఆనందమునకాయువుపట్టు. దేవుని గూర్చిన సత్యమే మన జీవిత గమ్యమునకు ఉద్దేశములకును సత్యమగును. దేవుని గూర్చిన సత్యమును అడ్డగించుట వలన జీవితం ఎంత వరకు భ్రష్టుపట్టుకు పోయిందో రోమా 1:18-31 లో అపొస్తలుడైన పౌలు వివరించెను. దేవుని గూర్చిన సత్యము అర్థమయిన పిదపే జీవమును గూర్చిన సత్యము అర్థవగును. (అపొ. కార్య 17:24-29). మానవ జీవితమునకు సంబంధించిన సిద్ధాంతములన్నియు దేవుని గూర్చిన సత్యముచేత పరీక్షింపబడవలసియున్నది. దేవుని గూర్చిన సత్యము విషయంలో జీవించవలసిన జీవిత విధానమును యేసు తన జీవితం ద్వారా వెల్లడిపరచెను. గనుక లోకము ఆయనను ద్వేషించుచున్నది. (యోహాను 3:19-21).

దేవుని అనంతమైన శక్తి మరియు నైతిక ప్రాబల్యమును బట్టి లోకము ఆయనను ద్వేషించు చున్నది. మానవ శ్రేయస్సు కోరే స్నేహశీలి ఆ శక్తియని గ్రహించని యెడల ఆ మహోన్నత శక్తికి అందరును భయపడుదురు. మనకు పరిచర్య చేయుదానిని, మనకు భద్రత నిచ్చుచుండుదానిని మనము ప్రేమించుదము. మన దేవుడు సర్వశక్తి మంతుడని గ్రహించుట ముఖ్యమే! అయినను "ఆయన ఒక వ్యక్తి" యని గ్రహించుట అంతే ముఖ్యము. దేవుని కుమారుడు నరరూపి యగుటకిదియే ఉద్దేశమైయున్నది. మన పాఠము యొక్క ఉద్దేశము కూడా ఇదియే.

తండ్రి యొక్క శీలము, వ్యక్తిత్వ లక్షణములను యేసు తన పనుల ద్వారా ఎట్లు బయలుపరచి వెల్లడిచేసెనో, ఈ పాఠములో మనము తెలిసికొందము. మనలను గూర్చియు నిత్యజీవమును గూర్చియు గ్రహించుకొనుటకు తండ్రిని వ్యక్తిగతముగా మన మెరుగవలసినవారమై యున్నాము. ఈ రెండు అంశములను గూర్చి రాబోవు రెండు పాఠములయందు పరిశోధింతుము.

## పాఠము

దేవుడొక సర్వశక్తిమంతుడు. దేవుని గూర్చిన సత్యములో ఇది ఒకటి. ఎన్నో శక్తులున్నను, దేవుడు ఆ శక్తులన్నిటి మీద శక్తియైయున్నాడు. దేవుడు లేడని ప్రకటించువారు గలరు. అయినను, వారు ఒక సర్వశక్తిని గుర్తించుదురు. ఆ శక్తే దేవుడని బైబిలు సందేశము చాటుచున్నది. దేవుని శక్తివలనను యేసు క్రీస్తు ద్వారాను ఈ లోకము, అందలి సమస్తము సృజింపబడెను. (యోహాను 1:10; 1 కొరింథీ. 8:6; కొలొస్స. 1:16; హెబ్రీ. 1:2). "సర్వశక్తిగల దేవుడ"నని సృష్టికర్త తానే అబ్రాహాముతో పరిచయము చేసికొనెను (ఆది. 17.1). దేవునికి అసాధ్యమైనదేదైనా గలదా? యని అబ్రాహామును తరువాత ఆయనే ప్రశ్నించెను. (ఆది 18:4) "దేవునికి సమస్తమును సాధ్యమే" యని యేసు తన శిష్యులతో పలికెను. (మత్తయి 19:26) . ఈ లేఖనము లన్నియు సృష్టికర్తయైన మన దేవుడు, సర్వశక్తిగలవాడని బోధించుచున్నవి. దేవుడు సర్వశక్తిమంతుడు.

కీర్తనల గ్రంథకర్త, "దేవుడు సర్వజ్ఞుడ"ని వివరించుచున్నాడు. అనగా, దేవుడు సమస్తమును ఎరిగినవాడు. "మన ప్రభువు గొప్పవాడు ఆయన అధికశక్తి గలవాడు, ఆయన జ్ఞానమునకు మితిలేదు" అని ఆయన పలికెను (కీర్తనలు 147:5). "మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు, మనుష్యులు పై రూపమునే లక్ష్యపెట్టుదురు కాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును," అని యెహోవా సమూయేలుతో చెప్పెను (1 సమూ 16:7). దేవుడు సమస్తమును ఎరుగునని యోహాను ప్రకటించెను. (1 యోహాను 3:20).

దేవుడు "సర్వాంతర్యామి" అనగా, అంతటా ఉన్నవాడు (యిర్మీయా 23:23,24). దేవుని వెదకవలెనని తన కాలములోని గ్రీకు తాత్వికులతో చెప్పుచు అపొస్తలుడైన పౌలు, ".....ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడుకాడు" అని పలికెను. (అపొ. కార్య. 17:26,27)

దేవుని నిత్యత్వమును గూర్చి మోషే సాక్ష్యమిచ్చెను. "పర్వతములు పుట్టక మునుపు భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు, యుగయుగములు నీవే దేవుడ"వని మోషే దేవుని గూర్చి

గానము చేసెను (కీర్తనలు 90:2). అయినను అపొస్తలుడైన యోహాను, తన పత్రికలో ప్రేమను, దేవుని స్వభావలక్షణముల జాబితకు చేర్చెను (1 యోహాను 4:7,8). ప్రేమ ఒక వ్యక్తి యొక్క స్వభావలక్షణము. దేవుని వ్యక్తిత్వమును గూర్చిన గ్రహింపు మనకిచ్చుటకు యేసు వచ్చెనని ఈ క్రింది లేఖనమును బట్టి గ్రహించుకొనగలము.

*ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు, తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను. యోహాను 1:18*

దేవుడొక శక్తియని అనేకులు గుర్తించియున్నారు, కాని సర్వశక్తిగల ఆయన స్వభావ లక్షణములను గూర్చిన సత్యమును అడ్డగించినందున, భయభ్రాంత హృదయముతో మాత్రమే ఆయనను పూజించుచున్నారు. మానవుల కొరకొక సందేశమును పరలోకము నుండి తీసుకొని యేసు భూలోకమునకేతెంచెను (యోహాను 3:31-33). ఆయన దేవుని యొద్ద నుండి వచ్చెను తిరిగి దేవుని యొద్దకు వెళ్ళెను. యేసు లోకములో అనేక కార్యములు చేయవలసి యుండెను. ఆయన వాటినన్నిటిని దేవుని చిత్తాను సారముగా చేసియున్నాడు (యోహాను 4:34). దేవుడు పనిచేయుచుండుట ఆయన చూచియన్నట్లే, తాను కూడా పనిచేసియుండెను. ఆయన తనంతటతానుగా ఏమియు చేయలేదు. కావున, దేవుని గూర్చి నేర్చుకొనుటకు యేసును గూర్చి మనము నేర్చు కొనవలసియున్నది (యోహాను 5:17-19).

"దేవుని ఎరుగుట" అను పదము 1 యోహాను 4:7 లో ప్రయోగింపబడిన రీతిలో మనము "దేవుని ఎరుగని" యెడల, మనమారాధించు దేవుని "ఎరుగక" పోవుట సాధ్యము. యేసు లోకమందుండినపుడు సృష్టికర్తయైన దేవుని, వారు ఎరుగ లేదను తీవ్రాతి తీవ్రమైన సందేశమును ఆయన యూదులతో పలికెను. యెహోవా నామమున ప్రార్థించుచున్నందున, యూదులు దేవుని ఎరుగుదుమని తలంచిరి. అయితే అదే సమయమందు వారు, క్రీస్తును నిరాకరించిరి. ఈ క్రింది లేఖనములలో యేసు, ఇట్టి విరుద్ధమైన వారి ధోరణికి కారణమును వ్యక్తము చేయుచున్నాడు.

*మరియు నన్ను పంపిన తండ్రియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు. మీరు ఏ కాలమందైనను ఆయన స్వరము వినలేదు. ఆయన స్వరూపము చూడలేదు. ఆయన ఎవరిని పంపెనో ఆయనను మీరు నమ్మలేదు. గనుక మీలో ఆయన వాక్యము నిలిచియుండలేదు. యోహాను 5:37,38*

యూదులు, తాము దేవుడని పిలుచు తండ్రితో క్రీస్తును సంబంధింపచేయులేదని యేసు చెప్పియున్నాడు. ఏలయనగా యూదులు దేవుని ఎరుగలేదు. యేసు భూమిపై నన్ను కాలములో యూదులతో ఆయన పలికిన అత్యంతాశ్చర్యకరమగు మాటలను ఈ క్రింది లేఖనములలో కనుగొందము.

*యేసు వారితో ఇట్లనెను - దేవుడు మీ తండ్రియైన యెడల మీరు నన్ను ప్రేమింతురు నేను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చియున్నాను, నా అంతట నేను వచ్చి యుండలేదు. ఆయన నన్ను పంపెను. మీరేల నా మాటలు గ్రహింపకున్నారు? మీరు నా బోధవిననేరకుండుట వలనే గదా? మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు వానియందు సత్యమేలేదు వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు. నేను సత్యమునే చెప్పుచున్నాను గనుక మీరు నన్ను నమ్మరు. నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును? నేను సత్యము చెప్పుచున్న యెడల మీరెందుకు నన్ను నమ్మరు? దేవుని సంబంధియైన వాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరని చెప్పెను. యోహాను 8:42:-47.*

తమ తండ్రి అబ్రాహామని యూదులు వాదించినను, నిజముగా వారి తండ్రి అపవాదియని యేసు పలికియున్నాడు. దానికి కారణమును అయన 47వ వచనములో చూపించెను. అక్కడ ఆయన ఇట్లెనను. "దేవుని సంబంధియైన వాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినర"ని చెప్పెను. భక్తిపరులంతా దేవుని "ఎరుగలేదు." అయినప్పటికిని వారు దేవుని గూర్చి ఎరిగి యుండవచ్చును (యోహాను 17:3). మరియు ఇతర లేఖనములలో 'ఎరుగుట' అను పదము ఉపయోగించిన విధానమును బట్టి మనము దేవుని ఎరుగుట, అనగా పరిస్థితిని దేవుడు దృష్టించు విధానముతోనే మనము ఆయనతో చూచుట. ఆయన అనుభూతులను మనము అర్థము చేసికొనగలము. అలాగుననే మనము అనుకొన వచ్చును. మన దేవుని మనమెరుగని పక్షమందు ప్రార్థనలలో మన దేవునితో మాట్లాడు చున్నామని ఎట్లు అనుకొనగలము? మన ఐదు జ్ఞానేంద్రియములతో మనమాయనను ఎరుగలేము.

యూదులు, తాము తీవ్రమైన సమస్యతో నుండుటను చూడగలుగునట్లు చేయుటకు యేసు యత్నించెను. వారు యేసును తృణీకరించినందున వారు "తప్పుడు దేవుని" కలిగియున్నారు. అసలు సంగతి ఏమనగా, మనము దేవుని యొక్క స్వభావ మును ఎరుగుకుండి, మన స్వభావమును ఆయన స్వభావమునకు సంబంధింప జేయనియెడల, నిశ్చయముగా మనము "కాని దేవుని" కలిగియుండి అయనకు ప్రార్థన చేయుదము. యేసును గూర్చి తెలిసికొనుట ద్వారా మనము దేవుని గూర్చి తెలిసికొనగలము. యేసు తన శిష్యులను విడిచివెళ్ళేముందు, ఈ వాస్తవమును వారికి స్పష్టముగా తెలిపెను. మొదట ఆయన యిట్లనెను.

*యేసు - నేనే మార్గమును, సత్యమును జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు. యోహాను 14:6*

మరల యేసు ఇట్లనెను.

*యేసు - ఫిలిప్పూ, నేనింతకాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూసిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు? యోహాను 14:9*

తన స్వభావమును బయలు పరుచుట ద్వారా యేసు తండ్రియైన దేవుని బయలుపరచెను. తండ్రిని యెరుగవలెననిన మనము కుమారుని తప్పక యెరుగవలెను. యేసు శిష్యులవలె మనమాయనతో కలిసి నడవగల అవకాశమిప్పుడు మనకు లేదు కావున, ఆయన వాక్యము ద్వారానే మనము క్రీస్తును గూర్చి నేర్చుకొనవలెను. బైబిలు గ్రంథమును చదివి, యేసుక్రీస్తు యొక్క శీలము, వ్యక్తిత్వములను తెలిసికొని, పరలోక మందున్న మన తండ్రిని గూర్చి మనము నేర్చుకొందము. యేసును మనము యిష్టపడిన యెడల, మనమాయనను అనుకరింతుము. మనము మెచ్చిన వారిని మనము అనుకరింతుము కదా! యేసును మనము మెచ్చుకొనని యెడల, ఆయన వలె అభివృద్ధి చెందుటకు ప్రయత్నించము. ఆయన ప్రేమయందు నిలిచిన యెడల ఆయన ఆజ్ఞలను గైకొందుమని యేసు చెప్పియున్నాడు. (యోహాను 14:15); బైబిలులో ఆయనను గూర్చి చదివిన తరువాత, ఏ కారణము చేతనైనను మనము ఆయనను ప్రేమించని యెడల, దౌర్భాగ్యస్థితిలో నుందుము. సృష్టికర్తయైన మన దేవుని మనము ఎరుగలేము. (అపొ.కార్య. 14:15) ఎరుగము.

**"నన్ను ద్వేషించువాడు నా తండ్రిని కూడా ద్వేషించుచున్నాడ"**ని యేసు చెప్పి యున్నాడు (యోహాను 15:23). యేసుని ప్రేమించని వాడు దేవునియందు దుఃఖముతో ఆశాభంగుడగును. యేసు ఒక ప్రత్యేక వ్యక్తిత్వము గలవాడు. దేవుడును అవే లక్షణములను కలిగియున్న వ్యక్తి. యేసు, దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమై యున్నాడు. (హెబ్రీ. 1:3). యేసు దేవుని స్వభావమును గూర్చి మనకు సంపూర్ణముగా వివరించెను.

మన శీలము యొక్క అభివృద్ధికి దేవుని స్వభావలక్షణములే మహోన్నత లక్ష్యమని యేసు బోధించెను. దేవుడు తన స్వభావములో పరిపూర్ణుడు దేవునికి ప్రేమ గలదని మనము చెప్పము. కాని, దేవుడు ప్రేమయైయున్నాడని చెప్పుదము. దేవుని గూర్చిన గుర్తింపును గూర్చి మోషే అడిగినప్పుడు, దేవుడు "ఉన్నవాడను" అనెను (నిర్గ 3:14). దేవుని గుర్చిన దంతయు పరిపూర్ణమే, దేవుడు ఒక వ్యక్తి అను సత్యమును మనము అర్థగించుటను మానినప్పుడు, మనలను గూర్చిన పరిపూర్ణ వాస్తవమును కనుగొన గలము. బైబిలు బోధించు విధానములో మనము దేవుని "ఎరుగవలెన" నిన దేవుని, వాక్యము మన హృదయములలోను మనస్సులలోను నాటబడవలెను. ఈ క్రింది వాక్యమును ఆలోచించుము.

> *నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచియుందురు.* *యోహాను 15:10*

కీర్తనల గ్రంథకర్త దేవుని శక్తికి సంబంధించిన మహిమను, ఆకాశములు వివరించుచున్నవని చెప్పెను (కీర్తనలు 19:1). యేసు లోకములోనుండగా, దేవుని స్వభావ లక్షణములు బయలుపరచియున్నాడు (యోహాను 1:18). నేటికిని ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అలాగే యేసు కూడా, బైబిలు నందలి ఆయన బోధనల ద్వారా, నేడు మనకు దేవుని స్వభావ లక్షణములను బయలుపరచుచున్నాడు. యేసు వారి మధ్యలో అనేకమైన అద్భుతములు చేసినప్పటికిని, యూదులు ఆయనను సరియైన రీతిగా దేవునికి సంబంధింప జేయలేకపోయిరి. వారి యొక్క సమస్య యేసు చెప్పిన మాటలలో బయలుపడినది.

> *దేవుని సంబంధియైన వాడు దేవుని మాటలు వినును, మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరని చెప్పెను.* *యోహాను 8:47*

"చాచిన హస్తాలతో" యూదులు యేసుకు ప్రతిస్పందించియుండవలసినది! వారు దేవుని ఎరిగియుండిన యెడల అట్లు చేసియుండెడివారే. కాని, యేసును గాని, ఆయన బోధను గాని, తమ దేవుడని వారు పిలిచే ఆ తండ్రితో సంబంధింప చేయలేకపోయిరి. వారు దేవుని ఎరుగనివారని ఇది రుజువుపరుచుచున్నది. అదే రీతిగా నేడును అనేకులు, బైబిలు చదువుచుండినను "దేవుడు ఒక వ్యక్తి" యని యేసు ద్వారా చూడలేకపోవు చున్నారు. ఆయన మాటలకు విధేయులు కాలేకపోవుటయే వారి సమస్యయైయున్నది. మరొకవిధముగా చెప్పవలెననిన, మనము దేవుని వాక్యమునకు లోబడినవారమై దేవుని యొక్క స్వభావఫలములను మన బ్రతుకులలో అనుభవించునపుడు, సువార్తలో యేసు యొక్క రమ్యమైన స్వభావమును చూచుట మనకు కష్టతరము కాదు. "యేసును ఎరిగినవాడు తండ్రియైన దేవుని ఎరుగును" అను సత్యము యింకను నిలిచేయున్నది. మనము యేసును ఎరుగని యెడల, మరెన్నటికిని దేవుని ఎరుగలేము. మనము దేవుని సంబంధులమైతే, మనమాయన మాటలు విందుము. అవి యేసును గూర్చి మనకు తెలుపును. మరియు "దేవుడును క్రీస్తును ఏకమైయున్నారని" మనము తెలిసికొందము.

సృష్టిని గూర్చిన మన పర్యాలోచన ద్వారా మనము దేవుని గూర్చి తెలిసికొనగలము. దేవుని వాక్యములో ఆయనను గూర్చి చదవగలము. కాని, ఆత్మీయ పెరుగుదల ద్వారా మాత్రమే దేవుని ఎరుగ గలము. ఉదాహరణకు:- దేవుడు ప్రేమాస్వరూపి. ఈ జీవనియమమును మనమనుసరించినపుడే, దేవుని ఎరుగుదుము. పరిశుద్ధ పరచబడుట ద్వారానే దేవుని ఎరుగుదుము. పరిశుద్ధ పరచబడుట అనగా, అది మన ఆత్మీయ పెరుగుదలయైయున్నది. ఈ క్రింది లేఖనమును ఆలోచించుము.

> *మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింప జేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభవగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము.* *2 కొరింథీ. 3:18*

క్రైస్తవులు పదే పదే పలుకు "మా తండ్రియైన దేవా" అను పదజాలము ద్వారా ఏదైనా బలము పొందవలెననిన, దేవుని గూర్చి వారిట్టి దృక్పథము గలవారు కావలసి యున్నది. ఇలాంటి దృక్పథమే భూమి మీద క్రైస్తవ జీవితములోని శక్తికి కావలసిన గొప్ప ఆధారములలో ఒక ఆధారమైయున్నది. శక్తులన్నిటి మీద దేవుడొక శక్తియని మనము గుర్తించితిమి. ఆ మీదట ఆయనను ఒక వ్యక్తిగా గుర్తించితిమి. కాని ఆయన కేవలము వ్యక్తి మాత్రమే కాదు సర్వశక్తిగల, శక్తివంతమైన ఈ వ్యక్తి మన తండ్రియై యున్నాడు. దేవుని ప్రేమించువారికి (అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువ బడినవారికి) మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని, అప్పుడు , అప్పుడు మాత్రమే మనము తెలిసికొందుము (రోమా 8:28). ఆయన పరిపాలన లేక రాజ్యము మన మధ్యనుండును (లూకా 17:20,21). బైబిలులో నుండి మనము దేవుని మరియు యేసు యొక్క సకల గుణలక్షణములను నేర్చుకొందుము.

తమ్మును సృష్టించిన సృష్టికర్తయగు సత్యదేవుని ఎరుగగల సాధ్యమైన నిరీక్షణ నుండి విగ్రహారాధికులంతా తీసివేయబడిరని అపొస్తలుడైన పౌలు చెప్పెను. దేవుని నమ్మువారందరు ఆయన సంతానమని నమ్ముదురనే సిద్ధాంతముపై ఆధారపడి పౌలు, తన వాదనను వినిపించెను. (అపొ. కార్య. 17:29). స్వభావమునుబట్టి బంగారు, వెండి, రాతి లేక కళాఖండాలతో మనలను "మనము" సంబంధింపజేయలేము గనుక, దేవుడు ఈ పదార్థములతో మలచబడలేదు. "వ్యక్తిత్వము" లేని దేనినైనను దైవత్వము కలదని భావించుట పొరపాటు.

దేవుని యొక్క స్వభావమును గూర్చిన సత్యమును చేరు మరియొక మార్గమును ఇది తెలియజేయుచున్నది. మనతోనే దీనిని ప్రారంభింతుము. మనమందరము దేవుని పోలికలో సృజింపబడితిమని క్రైస్తవులంతా నమ్ముదురు. మన దేహములు దేవుని పోలికలో చేయబడెనని మనము నమ్ముముగాని, మన ఆంతర్యపురుషుడు "ఆసలు వ్యక్తి" దేవుని పోలికలో సృజింపబడెను. మన భౌతిక దేహము అసలు వ్యక్తి నిమిత్తమే ఈ లోకమందు తొడుగువంటిదైయున్నది (2 కొరింథీ 4:16-18). మన "ఆత్మ" దేవుని పోలికలో సృజింపబడెను. ఈ భాగమే వ్యక్తిత్వమును పెంపొదించుకొనును. ఇవ్విదమైన అవగాహన మన దేవుని గూర్చి మనకు మేలురకమైన సమాచారమిచ్చును. దేవుడు వ్యక్తిత్వ లక్షణములను కలిగిన ఆత్మయైయున్నాడు. (యోహాను 4:24)

దేవుడు సర్వశక్తిమంతుడు మరియు ఆయన ఒక వ్యక్తి అని వక్కాణించుట ద్వారా మనమీపాఠమును సంక్షేపించుదుము. ఈ రెండవ సత్యమే తరచు అడ్డగింప బడినది. తమను గూర్చిన పూర్తి గందరగోళమునకిది అన్యులను నడిపించి దేవుని ఉగ్రత వారి మీదికి దిగుటకు హేతువాయెను. ఈ సత్యము అడ్డగించు వారికెవరికైనా ఇట్టి స్థితి సంభవింపవచ్చును. కావున, దేవుని వాక్యోపదేశకులు సత్యమును అర్థము చేసుకొని ఆమీదట, నశించినవారలనెల్ల వారి అయోమయస్థితి నుండి వెలువలికి నడిపించవలెను. దేవుని రాజ్యసువార్తను ప్రకటించుచు వెళ్ళి యేసు ఈ పని చేశాడు అయితే ఆయన విశ్వసించువారికి దేవుని మూడవ ప్రమేయమును చూపించాడు. ఈ సర్వశక్తుడైన దేవునిమనం మన తండ్రిగా కలిగియుందము (యోహాను 1:12)

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుని గూర్చిన సత్యమును అడ్డగించునపుడు అన్యులకేమి సంభవించెను ?
2. "దేవునియందు విశ్వాసముంచము" అని కొందరు చెప్పినను వారు ఏమి గమనించారు?
3. దేవుడు సర్వశక్తిగల యొక శక్తియని గుర్తించినను దేవుని గూర్చిన ఏ ముఖ్యమైన వాస్తవమును కొందరు గుర్తించుటలో విఫలు లైరి?
4. దేవుని గూర్చి సరియైన అవగాహన కలిగియుండుట ఏల ముఖ్యము?
5. లోకములో వుండగా యేసు చేసిన పనులలో ఒక దానిని తెలపుము?
6. నిజదేవునినే మనమారాధించుచున్నామని మనమెట్లు తెలిసికొనగలము?
7. తాము దేవుని అనుసరించుచున్నామని చెప్పుకొను యూదులు దేవుని ఎరిగి యుండిరా? నేడు యూదా మతమును వెంబడించువారు దేవుని ఎరుగుదురా? నీ జవాబును వివరించుము.
8. "కాని దేవుని" ఆరాధించుట, అనుసరించుటఎట్లు సాధ్యమగును?
9. యోహాను 17:3 ప్రకారము దేవుని ఎరుగుట అనగానేమి?
10 "దేవుడు పరిపూర్ణుడు " ఈ భావమును వర్ణించుము?
11. "చాచిన హస్తాలతో" యూదులు యేసును ఎందుకు అంగీకరించవలసి యుండినది?
12. దేవుని ఎరుగుటకు ఆత్మీయపెరుగుదల ఏల అవసరము?
13. మానవుని గూర్చిన సత్యముతో ఆరంభించి, దేవుని గూర్చిన సత్యమునకెట్లు చేరగలమో చూపుము.
14. తమను సృష్టించిన దేవుని ఎరుగుట విగ్రహారాధికులకు ఎందుకు అసాధ్యమై యున్నది.
15. నేటి వాక్యోపదేశకుని యొక్క అతి ముఖ్యమైన బాధ్యత ఏది?